ప్రజాశక్తి

గురువారం 16 మార్చి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- ఉమ్మడి జిల్లాలో 95.41 శాతం హాజరు
- తొలిరోజు 1225 మంది గైర్హాజరు
- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు, సిపి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ), కలెక్టరేట్ (కృష్ణా) : ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా పరీక్షలను నిర్వహించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా 148 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరిగాయి. ఒక్క నిమిషం నిముషం తరువాత పరీక్షకు అనుమతించమని అధికారులు ముందుగానే ప్రకటించడంతో ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు తమ తల్లిదండ్రులతో ఉదయం 7.30 గంటలకే చేరుకోవడం కనిపించింది. తొలిరోజు పరీక్షలకు 59,581 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 58.356 మంది హాజరయ్యారు. 1225 మంది గైర్హాజరయ్యారు. హాజరుశాతం 95.41గా నమోదైంది. ఒకేషనల్ కేటగిరిలో ఉమ్మడి జిల్లాలో 1,732 మందికిగాను 1591 మంది హాజరుకాగా, 141 మంది గైర్హాజరయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఏర్పాటు చేసిన 86 పరీక్షా కేంద్రాల్లో తొలిరోజు 37,186 మంది పరీక్షలు రాశారు. మొత్తం 37,813 మందికిగాను 627 మంది గైర్హాజరయ్యారు. కష్ణాజిల్లా పరిధిలో 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం అభ్యర్థులు 37,477 మంది పరీక్షలు రాస్తున్నారు. వీరిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 20,530 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 16,947 మంది ఉన్నారు. 52 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 52 మంది డిపార్టుమెంటల్ అధికారులు పరీక్షలను పర్యవేక్షిస్తున్నారు. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఐదు సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ పరిశీలించారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా, అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు, సెంట్రల్ ఎసిపి ఖాదర్ బాషా విజయవాడలోని మేరిస్ స్టెల్లా, ఎస్ఆర్ఆర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. మచిలీపట్నంలోని పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, హిందూ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఇంటర్‌బోర్డు జిల్లా అధికారి బి.ఎస్ఆర్.వి ప్రసాద్ పరిశీలించారు. పద్మావతి కళాశాల పరీక్షా కేంద్రంలో 301 మందికిగాను 298 మంది పరీక్షలు రాయగా, ముగ్గురు గైర్హాజరయ్యారు. ఇక్కడ 393 మందికిగాను 384 మంది హాజరుకాగా, తొమ్మిది మంది గైర్హాజరయ్యారు. సిట్టింగ్ స్క్వాడ్‌తోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేశారని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రవికుమార్ తెలిపారు.



విజయవాడలోని పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు





విజయవాడ, మచిలీపట్నంలలో పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రంజిత్ బాషా, జెసి నుపూర్ అజయ్ కుమార్

19న తిరువూరులో సిఎం పర్యటన

- 'జగనన్న విద్యా దీవెన' పంపిణీకి సన్నాహాలు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎంఎల్‌ఎ, సిపి

ప్రజాశక్తి - విజయవాడ, తిరువూరు : ఈనెల 19వ తేదీన జగనన్న విద్య దీవెన పథకం కింద అర్హులైన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించేందుకు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులో జరిగే బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటారని కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఈ సభను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో బుధవారం ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా ఈనెల 18న తిరువూరులో ముఖ్యమంత్రి పర్యటన ఖరారైందని, అయితే అనివార్య కారణాల వలన ఈ కార్యక్రమం (మిగతా 6లో)



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ రక్షణనిధి, సిపి కాంతిరాణా టాటా

ఏర్పాట్లను పరిశీలించిన ఎంఎల్‌ఎ, సిపి

ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి తిరువూరు పర్యటన నేపథ్యంలో అయ్యప్ప స్వామి దేవాలయం పక్కన ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణం ఏర్పాట్లను ఎమ్మెల్యే కొక్కిలగడ్డ రక్షణనిధి, ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా బుధవారం పరిశీలించారు. శాంతిభద్రతలు, వాహనాల పార్కింగ్ తదితరుల విషయాల గురించి పోలీసు శాఖ అధికారులతో మాట్లాడారు. అనంతరం దారా పూర్ణయ్య టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిసిపి మేరీ ప్రశాంతి, ఆర్డీవో ప్రసన్న లక్ష్మీ, ఎసిపి ఎం.రమేష్, సీఐ ఆర్.భీమరాజు పాల్గొన్నారు.

హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణంలో జాప్యం

- మొత్తం 239 క్లీనిక్‌లు
- అందుబాటులోకి వచ్చినవి 46
- నేటికీ ప్రారంభం కానివి 60
- వెన్నాడుతున్న ధరలు, స్థల సేకరణ సమస్యలు



ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. ఇసుక కొరత, సిమెంట్ రేట్లు, స్టీలు ధరలు, స్థల సేకరణ, కోర్టు కేసులు, గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులు వంటి పలు సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాణాల పనులు ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోయాయి. దీంతో ఇప్పటి వరకు సుమారు 46 భవనాలను మాత్రమే అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. గన్నవరంతో కలుపుకొని జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలకు 239 క్లీనిక్‌లను మంజూరు చేశారు. వీటిల్లో జగ్గయ్యపేట నియోజక వర్గానికి 56, నందిగామకు 43, మైలవరంనకు 59, తిరువూరుకు అధికంగా 63, గన్నవరంకు 18 క్లీనిక్‌లను మంజూరు చేశారు. వీటి కట్టడాలకు నిధులు కూడా ఇది వరకే విడుదల చేశారు. దాదాపు రూ.41.82 కోట్లు మంజూరు చేశారు. జగ్గయ్యపేటకు రూ.9.80 కోట్లు, నందిగామకు రూ.7.52 కోట్లు, మైలవరంనకు రూ.10.32 కోట్లు, తిరువూరుకు అధికంగా రూ.11.02 కోట్లు, గన్నవరంకు రూ.3.15 కోట్లు మంజూరు చేశారు. ఈ నిర్మాణాలన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని గతంలో ఆదేశించారు. గత ఏడాది డిసెంబరు 30 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. లక్ష్యానికి అనుగుణంగా పూర్తి కాకపోవడంతో లక్ష్యాన్ని సడలిస్తూ ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. అయితే నిర్మాణాలలో పురోగతి కనిపించలేదు. ఇప్పటి వరకు అన్ని ప్రాంతాల్లో కలిపి కేవలం 46 క్లీనిక్‌లను పూర్తి చేయగా, మరో 127 భవనాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే 60 భవనాలకు సంబంధించిన పనులు ఇంత వరకు ప్రారంభం కాకపోవడం గమనార్హం. తొలుత ఇసుక సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. స్టీలు, సిమెంట్ సమస్యలు ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి. ఇవి ప్రారంభించే నాటికి వీటి ధరలు పెరిగాయి. 2020 నాటి ప్రకారమే సిమెంట్, స్టీలు ధరలు చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతుండటంతో గుత్తేదారులు ముందుకు రావడం లేదు. మరో వైపు నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో వెనుకంజ వేస్తున్నారు. ఇదిలా ఉంటే క్లీనిక్‌లకు స్థలం సమస్య చాలా తీవ్రంగానే ఉంది. జగ్గయ్యపేట కేఅగ్రహారం, చిల్లకల్లు వంటి పలు ప్రాంతాలలో కోర్టులో కేసులు కూడా దాఖలు చేశారు. ఈనేపథ్యంలో మార్చి నెలాఖరు నాటికి వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణాలు పూర్తయ్యేది ప్రశ్నార్థకంగా మారింది.



'చలో ఢిల్లీ' జయప్రదానికి కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-తిరువూరు : ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని, పెట్రో ల్, డీజిల్, గ్యాస్ ధరలు, పన్నులు తగ్గించాలని తదితర డిమాండ్లతో ఏప్రిల్ 5వ తేదీన నిర్వ హించనున్న ఛలో ఢిల్లీ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు ఎస్వీ.భద్రం, బి.వెంకటేశ్వర రావు ఆటో కార్మికులకు పిలుపునిచ్చా రు. తిరువూరు బోసుబొమ్మ బస్టాప్ ఆటోస్టాండ్ సెంటర్ లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఛలో ఢీల్లీ కరపత్రాలను యూనియన్ నాయకు లతో కలిసి బుధవారం వారు విడుదల చేశారు. ఈకార్యక్రమంలో యూని యన్ పట్టణ కార్యదర్శి పర్వతం శ్రీనివా సరావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని ఒకటో వార్డులో సుమారు రూ.12.00 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ రోడ్డు వలన నిత్యం ఉండే అధిక ట్రాఫిక్ ను నియంత్రించవచ్చునని, ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలలో నాణ్యతలు పాటించాలని కాంట్రాక్టర్లకు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫిజున్నీసా ఫిరోజ్ ఖాన్, కౌన్సిలర్లు సామినేని మనో హర్, పందుల రోశయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, మున్సిపల్ కమిషనర్ వివి శివ కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

'నీట్'లో ప్రతిభ



ప్రజాశక్తి - తిరువూరు : ఆల్ ఇండియా స్థాయిలో జరిగిన నీట్ పీజీ ప్రవేశ పరీక్షల్లో తిరువూరు రూరల్ మండలం, జి.కొత్తూరు గ్రామానికి చెందిన యరమల శైలజా రెడ్డి సత్తా చాటా రు. జాతీయస్థాయిలో 300వ ర్యాంక్ సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి తిరువూరు ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకొచ్చారు. విజయవాడ లోని సిద్దార్థ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసిన శైలజారెడ్డి తల్లి రాధ గానుగపాడు మండల పరిష త్ ప్రాదేశిక(ఎంపిటిసి) సభ్యురాలు. తండ్రి ఇటీవల సైదారెడ్డి కొద్దినెలలు క్రితం మతి చెందాడు. ఎలాగైనా తండ్రి ఆశ యాన్ని నెరవేర్చాలనే పట్టుదలతో ఉన్న శైలజారెడ్డి కష్టపడి ఎంబి బిఎస్ పూర్తిచేసి నీట్ పిజి ప్రవేశ పరీక్షలో అత్యున్నత ర్యాంక్ ను సొంతం చేసు కుని అందరిచేత ప్రశంసలు పొందుతోంది.

అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ



పూలమొక్కలు పరిశీలిస్తున్న పీడీ

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల, పరిటాల, మున్నలూరు అంగన్వాడీ కేంద్రాలను స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి. రమాదేవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొక్కల పెంపకం కోసం స్థలం లేని కేంద్రాలలో కిచెన్ గార్డెన్ పెంపకంలో భాగంగా ఉపయోగంలో లేని నైలాన్ సంచులు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ సీసాలు,డబ్బాలు, కుండీలలో మట్టి పోసి విత్తనాలు వేసి అన్ని రకాల ఆకుకూరలు పెంచాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులు, బాలింతలు, పిల్లల కోసం తయారు చేస్తున్న భోజనాలలో మునగాకు వంటి పోషకాలు కలిగిన ఆకుకూరలు ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ భార్గవి, సూపర్వైజర్లు షేక్ కరీమా, తారాబి ఇతర అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమణదారులపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో దళితులకు కేటాయించిన స్మశాన వాటిక 1.70 సెంట్లు అక్రమణనకు గురైనదని, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం నాయకులు అంబారు పేట గ్రామంలో పర్యటించారు. నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో ఆక్రమణలో ఉన్న స్మశాన వాటికనే ప్రభుత్వం విడగొట్టి దళితులకు స్మశానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, గోపినాయక్, కందుల రాజేష్, ప్రకాష్ రావు,సుబ్బారావు, వెంకటేశ్వర్లు,జార్జ్ బుష్ పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిపిఎం నాయకులు

మంజు యనమదల 'అవ్యక్తం' ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : యనమదల మంజు రచించిన 'అవ్యక్తం' సమాజ విశ్లేషణా వ్యాసాల సంపుటిని బుధవారం విజయవాడ నవ్యాంధ్ర రచయితల సంఘం కార్యాలయంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ త్రిపురనేని రాజగోపాలరావు (యుఎస్ఎ) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మనకు ఎదురయ్యే రకరకాల వ్యక్తిత్వాలను 'అవ్యక్తం' వ్యాసాల్లో కళ్లకు కట్టినట్టు రచయిత్రి రాశారన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ మాట్లాడుతూ మానవ సమూహం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ సమస్యలను కూడా ధైర్యంగా అక్షరబద్ధం చేశారన్నారు. ఈకార్యక్రమంలో పుస్తక రచయిత్రి మంజు యనమదల, డాక్టర్ యలమంచిలి సుమిత్రాచౌదరి, కన్నెగంటి సాంబశివరావు, నవ్యాంధ్ర రచయితల సంఘం కోశాధికారి చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.



'అవ్యక్తం'ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ త్రిపురనేని రాజగోపాలరావు, చిత్రంలో కలిమిశ్రీ, రాఘవేంద్ర శేఖర్

విఎంసికి 'స్కోచ్' అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ : 'బయో-మెథనేషన్ - వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్' ప్రాజెక్ట్‌గాను విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డును గెలుచుకుంది. విజయవాడలో తడి చెత్తను శుద్ధి చేయడం, తక్కువ ఖర్చుతో తడి చెత్తను ప్రాసెస్ చేసి బయో గ్యాస్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్రక్రియకు విఎంసి వెండి పతకాన్ని గెలుచుకుంది.

ఇన్ఫర్మేషన్ సెంటర్‌పై సమీక్ష

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్లో బుధవారం నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో హైదరాబాద్ నుండి వచ్చిన ఆర్కిటెక్ ప్రొఫెసర్ బాబూరావు భేటీ అయ్యారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

ప్రజాశక్తి - గంపలగూడెం : ఈనెల 19వ తేదీన ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తిరువూరు రాకతో గంపలగూడెం విద్యుత్ అధికారులు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు చేపడు తున్నారు. సాధారణంగా ముఖ్యమంత్రి వేదిక వరకు ఖమ్మంపాడు నుండి విద్యుత్ సరఫరా ఉంటుంది. కానీ ఏదైనా పరిస్థితులలో అవాంతరాలు వస్తే, గంపలగూడెం నుండి విద్యుత్ సరఫరా చేయాల్సి ఉండగా, స్థానిక ఏయి కొమ్ము వాసు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం నాడు ప్రధాన రహదారి వెంట ఉన్న చెట్లను కొట్టించడం, ఇతరత్రా సమస్యల తొలగింపు చేశారు . కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

కోర్టుకు ఎస్ఐ, కానిస్టేబుళ్లు హాజరు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట కోర్టులో ఓ కేసు నిమిత్తం అప్పటి ఎస్సై ప్రియకుమార్, కానిస్టేబులుల్లు ఎస్ చిరంజీవి, పి హరిబాబులు కోర్టు వాయిదాలకు రానందున కోర్టు వారు వారిపై ఈనెల 7న నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయగా, వారు బుధవారం కోర్టుకు హాజర య్యారు. తమపై జారీ అయిన నాన్ బెయిలబుల్ వారెంట్లు రీకాల్ (రద్దు) చేయమని పిటిషన్ ద్వారా అభ్యర్థించారు. కోర్టు వాయిదాలకు రాపోవడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కోర్టు ప్రతి వాయిదాకు త్పనిసరిగా హజరు కావాలని ఆదేశించింది. అలాగే ప్రథమ ముద్దాయిగా వున్న అప్పటి సిఐ వైవివిఎల్ నాయుడు కూడా తదుపరి వాయిదా ఈనెల 29న తప్పనిసరిగా హజరు కావాలని ఆదేశిస్తూ నాన్ బెయిలబుల్ వారెంట్లు రీకాల్ (రద్దు) చేసింది.

నందిగామ బస్టాండ్‌ను పరిశీలించిన ఆర్‌టిసి ఎమ్‌డి

ప్రజాశక్తి-నందిగామ : ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ స్టేషన్ ను ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో గల ఖాళీ ప్రదేశాన్ని పరిశీలించి,ఖాళీ ప్రదేశం ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ తదితర నిర్మాణాలు జరిపితే వచ్చే ఆదాయం గురించి ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ అధికారుల పనితీరుపై సంతప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎండి ద్వారకాతిరుమల రావు, ఈ డి ఓ బ్రహ్మానంద రెడ్డి, ఈడి జోన్ జిడుగు వెంకటేశ్వరరావు, సిపిఎం జాన్ సుధాకర్, డి ఎం ప్రసాద్, విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుసూదన్ రావు, ఏసిపి నాగేశ్వర్ రెడ్డి నందిగామ సిఐ కే సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఎమ్‌డి



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న నందిగామ ఆర్డీవో

ఇంటర్ పరీక్షా కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండల పరిధిలో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు 883 మందిగాను 845 మంది హాజరైనట్లు కస్టోడియన్ అధికారిని సుజిని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 353 మంది విద్యార్థులకు గాను ఎనిమిది మంది విద్యార్థులు, ఇమాక్యులేట్ కళాశాలలో 307 మంది విద్యార్థులకు గాను 13 మంది విద్యార్థులు గైర్హాజర య్యారన్నారు. నందిగామ ఆర్డీవో రవీంద్ర మండల పరిధిలోని బిజెపి కళాశాల సందర్శించి విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు. ముఖ్యంగా డ్రింకింగ్ వాటర్ వెంటిలేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. అనారోగ్యంగా ఉన్న విద్యార్థులకు తప్పనిసరిగా మాస్కు ధరించి వారికి అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు.



నెమలి శ్రీ వేణుగోపాలస్వామికి వెండి కంచం బహూకరణ

ప్రజాశక్తి - గంపలగూడెం : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారికి వెండి కంచం బహుకరణగా వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన ఊట్ల సీతాకుమారి, రామారావుల కుమారుడు ఒక కిలో 11 గ్రాములు(75000)విలువగల వెండి కంచాన్ని ఆలయ సిబ్బందికి అందజేసినట్లు ప్రసాద్

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని జయంతిపురం గ్రామ సర్పంచ్ లాహొరి నరసింహారావు ఆధ్వర్యంలో రామ్ కో సిమెంట్స్ వారి యాజమాన్యం సీనియర్ ప్రెసిడెంట్ రవిశంకర్ సహకారంతో రావిరాల గ్రామంలో బుధవారం "నేత్ర రక్షా కంటి పరీక్షా శిబిరం" నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించి,150 మందికి పైగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జయంతిపురం డాక్టర్ పి ప్రవీణ, నేత్ర వైద్య నిపుణులు. డాక్టర్ ఎస్ రాజకేశవ ప్రసాద్, జి ఏం మెడికల్ మరియు యు సీతారామరాజు, డీజీఎం సిఎస్ఆర్ జి సాంబశివరావు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-నందిగామ : ఆశా కార్యకర్తలకు కనీసవేతనం రూ.26,000/-లు ఇవ్వాలని సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఆశావర్కర్లు నందిగామ, గోళ్ళమూడి, లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వినతి పత్రం అందజేశారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఆశా వర్కర్ల నియామకాల బాధ్యత శానిటేషన్ కమిటీలకు అప్పగించరాదన్నారు. ప్రభుత్వమే నియామ కాలను చేపట్టాలని కోరారు. నియామకాల్లో రాజకీయ జోక్యం నివారించాలని, ఆశా వర్కర్స్ అనారోగ్యం వస్తే లేక అత్యవసర సమయంలో పర్మిషన్ తో కూడిన సాధారణ సెలవులు మరియు మెడికల్, మెటర్నిటీ లీవులు ఇవ్వాలన్నారు. ఎప్రిల్ 5వ తేది చలో ఢిల్లీ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు నాయకులు కవిత,వనజ,దుర్గ,నాగమణి,పద్మ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ధాన్యం కొనుగోలు చేయాలని ఆందోళన

• చినపారుపూడిలో ఆర్‌బికెకు తాళం వేసిన రైతులు

ప్రజాశక్తి-పెదపారుపూడి :నెలలు గడిచిన ధాన్యం సొమ్ము చెల్లించకపోవడం, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహించిన రైతులు మండలంలోని చిన పారుపూడి గ్రామంలో రైతు భరోసా కేంద్రానికి రైతులు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. బుధవారం చిన పారుపూడి రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం నగదు చెల్లించకపోవడం. దాన్ని ఆన్లైన్ చేయకపోవడంపై అధికారులు ప్రజాప్రతినిధులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వందలాది మంది రైతులు వ్యవసాయ కూలీ ఖర్చులకు అధిక వడ్డీలకు అప్పులు చేసి వ్యవసాయ పనులు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సైటును నిలిపి వేయడంతో రైతు భరోసా కేంద్రాలు నిరుపయోగంగా మారాయని, దళారుల వ్యవస్థ కన్నా దారుణంగా తయారయ్యాయన్నారు. ఆఫ్‌లైన్‌లో ఉన్న రైతులు వివరాలను ఆన్లైన్ చేయకుండా ప్రభుత్వం కుప్పల మీద ఉన్న రైతుల వివరాలు సేకరించడం ఏంటని రైతులు ప్రశ్నించారు. ప్రభుత్వం రైతుల వద్ద ఉన్న ప్రతి కింద కొనుగోలు చేస్తామని చెప్పి నేడు సైట్ నిలిపివేయడం తగదన్నారు.కోట్లాది రూపాయలు ధాన్యం డబ్బు నిలిచిపోవడంతో ఖర్చులకు చెల్లించుకోలేక అప్పులు చేయాల్సి వస్తుందని, అధిక వడ్డీలు చెల్లించి రైతు చివరకు ఉరి వేసుకునే పరిస్థితిని ఈ ప్రభుత్వం తెస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఆఫ్లైన్లో ఉన్న ధాన్యాన్ని ఆన్లైన్ చేసి డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సాంబశివుడు, టి శ్రీనివాసరావు, ఎన్ సోములు, వెంకట సుబ్బారావు, పి కీర్తి, రమేష్, టి వెంకన్న, చంద్రయ్య, కుటుంబరావు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


తాళాలు వేస్తున్న రైతులు


సాయం అందిస్తున్న నాయకులు

అగ్నిబాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ శివారు జేజే నగర్ లో అగ్నిప్రమాద బాధిత కుటుంబ సభ్యులను పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా నేతృత్వంలో టిడిపి శ్రేణులు బుధవారం పరామర్శించి తమవంతు సాయంగా ఆర్థిక సహాయం అందించారు. తొలుత కూచిపూడిలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బందరు పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు పెదపూడి ఆనంద్, వీరంకి తులసీదాసు, మండవ కోటేశ్వరరావు, కే శ్రీనివాసరావు, రజనీకాంత్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 300 మంది విద్యార్థులకు షేరింగ్ అండ్ కేరింగ్ టీమ్ సభ్యులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశీభట్ల నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించి గత రెండు సంవత్సరాలుగా కోడూరు మండలం ప్రముఖులు వేసవి కాలంలో ఇలా మజ్జిగ పంపిణీ చేయడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో షేరింగ్ అండ్ కేరింగ్ టీమ్ సభ్యులు అద్దంకి కృష్ణ, పూషడపు శివ, చామర్తి సాయి అడ్డేపల్లి ఆదిత్య తదితరులు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దావు మల్లి పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : నాణ్యమైన వస్తు సేవలు పొందే హక్కు ప్రతిఒక్కరికీ ఉందని, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ అన్నారు. బుధవారం ఆమె స్పందన సమావేశపు మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, అవసరాల గురించి ప్రజల్లో అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం మార్చి 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. వస్తువుల నాణ్యత, స్వచ్ఛత, సామర్థ్యం, ధర, ప్రమాణాలకు సంబంధించిన పరిజ్ఞానంపై వినియోగదారులకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. వినియోగదారుల ఫోరమ్ ఫిర్యాదు చేయడం ద్వారా వస్తు సేవలలో పాల్లోని పరిహారం పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారిణి వి. పార్వతి, జిల్లా కన్స్యూమర్ -1 ప్రెసిడెంట్ సి. హెచ్. కిషోర్ కుమార్, డిటిఓ సీతాపతిరావు, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం సభ్యులు సైకం భాస్కరరావు, మచిలీపట్నం కన్స్యూమర్ వాయిస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ వేము కోటేశ్వరరావు పాల్గొన్నారు.



పౌష్టికాహారం అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : క్షయవ్యాధి గ్రస్తులు సక్రమంగా మందులు వాడి, పౌష్టికాహారం తీసుకుంటే వ్యాధినుండి విముక్తి పొందడం సులభమని జిల్లా క్షయవ్యాధి నివారణ కోఆర్డినేటర్ ధనలక్ష్మి అన్నారు. క్షయవ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా పదిమంది వ్యాధి గ్రస్తులకు ప్రభ నర్సింగ్ హెూమ్ అధినేత, వాకర్స్ అసోసియేషన్ జిల్లా మెడికల్ ప్రోగ్రాం డైరెక్టర్ సంగం తిరుమలరావు ఆధ్వర్యంలో పౌష్టికాహారం బుధవారం అందజేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధిగ్రస్తులు వైద్యులు సూచించిన విధంగా మందులు వాడి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వాకర్స్ అసోసియేషన్ జోన్ చైర్మన్ నెల్లి రాంబాబు, కార్యవర్గ సభ్యులు గోశా శ్రీనివాసరావు, సత్యకిషోర్, గిరిధర్, నాని, వంశీ, ప్రాంతీయ క్షయవ్యాధి నివారణ సిబ్బంది రమణరావు, మురళి పాల్గొన్నారు.



బస్టాండ్లో సిమెంట్ బల్లల ఏర్పాటు

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక బస్‌స్టాండ్ సెంటర్లో రేపల్లె పాయింట్ ఆటో స్టాండ్ కు సిమెంట్ బల్లను ఏర్పాటు చేసిన దాతలకు మండల సిఐటియు నాయకులు కతజ్ఞతలు తెలిపారు. కీర్తిశేషులు లలితా దేవి జ్ఞాపకార్థం ఆమె భర్త విశ్రాంత ఉద్యోగి కస్తూరావు అందించిన ఆర్థిక సహాయంతో చల్లపల్లి విఆర్కే నగర్ లయన్స్ క్లబ్ సభ్యులు మంగళవారం సిమెంట్ బల్లను ఏర్పాటు చేశారు. సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా ఆటో స్టాండ్ అధ్యక్షులు రావుల దావీద్ ఆటో డ్రైవర్లు కతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి. ఉయ్యూరులో అడు సుమిల్లి గోపాలకష్ణయ్య మరియు చెరకు రైతుల సిద్ధార్థ జూనియర్ కళాశాల, శ్రీశ్రీనివాస, శ్రీవిశ్వశాంతి, శ్రీచైతన్య, నారాయణ కళాశాలలతో పాటు ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలతో కలిపి ఆరు పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఈ కేంద్రాలకు 1799 మంది విద్యార్థుల ను కేటాయించగా వారిలో 1740మంది వ్రతం పరీక్షకు హాజరైనట్లు పరీక్షా కేంద్రాల కస్టోడియన్ వెంకటేశ్వరరావు తెలిపారు. కాగా ఉదయం 8-30 గంటలకే పరీక్షా కేంద్రా లకు విద్యార్థులు చేరుకున్నారు. ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు జనరల్ కోర్సుకు121 మంది, వత్తి విద్య కోర్స్ లకు 62 మంది హాజరై తొలి రోజు పరీక్ష ఇంగ్లీష్ పత్రాన్ని రాశారు. కళాశాల లెక్కల అధ్యాపకులు కే కిరణ్ కుమార్ ముఖ్య పర్యవేక్షకులుగా వ్యవహరించగా మచిలీపట్నం మహిళా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకురాలు ఎల్. హిరణ్మయి డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా వ్యవహరించారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని రెండు సెంటర్లలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఆమనగడ్డలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్వీఎల్ క్రాంతి జూనియర్ కళాశాలలో సెంటర్లు ఏర్పాటు చేయగా మొత్తం 790 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 770 మంది పరీక్షకు హాజరయ్యారు ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 485 మందికి గాను 468 మంది హాజరుకాక 17 మంది గైర్హాజరయ్యారు. ఎస్‌విఎల్ క్రాంతి జూనియర్ కళాశాలలో 30 5 మందికి గాను 302 హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు పోలీసులు డీఎస్పీ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు

తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు రోటరీక్లబ్ దివంగత సభ్యుడు చొప్పరపు వీరవెంకటేశ్వరరావు (కొండలు) జ్ఞాపకార్థం ఆయన కుమారులు చొప్పరపు సాయి సందీప్, సాయి సుభాష్ ఆధ్వర్యంలో మహిళకు జీవనోపాధి నిమిత్తం తోపుడుబండి బుధవారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, సెక్రటరీ నాగసుబ్రమణ్యం, ప్రతినిధులు సంపత్కుమార్, వసంత రావు, పులిశ్రీనివాసరావు, అనీస్, ప్రసాదరెడ్డి, మస్తాన్‌రావు తదితరులు పేర్కొన్నారు.

కూలిన వంతెన : రైతులకు ఇక్కట్లు


వంతెన మధ్యలో ఇరుక్కుపోయిన లారీ

ప్రజాశక్తి-కోడూరు కోడూరు గ్రామపంచాయతీ శివారు నరసింహపురం గ్రామం నుంచి సాలెం పాలెం గ్రామానికి వెళ్లే రహదారిపై ఉన్న వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. మంగళవారం సాయంత్రం వంతెన మీద నుంచి కోత మిషన్ లారీ దాటుతున్న సమయంలో వంతెన కుప్పకూలిపోవడంతో లారీ మధ్యలోనే విరుక్కుపోయింది. ఈ వంతెన గతంలోనే శిథిలావస్థ స్థితికి చేరిందని దీని గురించి స్థానిక ప్రజాప్రతినిలకు ఎన్నిసార్లు తెలియ పరిచిన ఎవ్వరూ పట్టించుకోలేదని నరసింహపురం గ్రామస్తులు వాపోతున్నారు. నిత్యం వందలాది మంది ప్రజలు సాలెంపాలెం గ్రామానికి, తమయొక్క పొలాలవద్దకు వెళ్లే మార్గం లేకుండా పోయిందని, వెంటనే స్థానిక అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

భూసారంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని తాడేపల్లి గ్రామంలో మార్కాపురం ఎన్.ఎ.ఎస్.అగ్రికల్చర్ కళాశాలకు చెందిన విద్యార్థులు భూసారంపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు రైతులకు నేలలో ఉన్న సహజ పోషకాల గురించి, అదనంగా వేసిన సేంద్రియ, రసాయనిక ఎరువుల్లోని పోషకాలను మొక్కలకు అందజేసి పంట దిగుబడికి దోహదపడుతున్నాయని తెలియ జేశారు. నేలల్లో ఉన్న భూసారాన్ని తరచూ తెలుసుకోవటం ఎంతో అవసరమని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసరపు ఖర్చులు చేయకుండా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక, సుస్థిర దిగుబడులను పొందవచ్చునన్నారు. విద్యార్థులు షేక్ నీహా, వై.కీర్తి శ్రీ, బుద్ద మౌనిక, ఎం.శిరీష ఆర్.కవిత తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం సాధించని అధికారులపై చర్యలు

• ఇళ్ల నిర్మాణాల సమీక్షలో కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్ బాషా


వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పేదలందరికి ఇళ్ల పథకం కింద ఉగాది నాటికి నిర్దేశించిన లక్ష్యాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు మందిరంలో మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పేదలందరికి ఇళ్లు కార్యక్రమం ప్రగతిలో వెనుకబడ్డ మండలాల అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా పేదలందరికి ఇళ్లు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రభుత్వం అందించే ప్రోత్సాహాన్ని లబ్దిదారులకు తెలిపి ఇళ్ల నిర్మాణ ప్రగతిని మరింత వేగంగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమం అమలులో అధికారులు, సిబ్బంది అనవసర జాప్యాన్ని అలసత్వం వీడాలన్నారు. లక్ష్యాన్ని సాధించని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఎంపీడీవోలు, హౌసింగ్ డీఈలు హౌసింగ్ పై సమస్యలను అధిగమించి ముందుకు వెళ్లేలా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, సిమెంట్ అందజేసేందుకు అన్ని విధాలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు లక్ష్యాలు చేరుకోవడంలో నిర్లక్ష్యం వేస్తే వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సూచించారు. ఉగాదికి నిర్దేశించిన లక్ష్యం మరో ఆరు రోజుల్లో ముగియనుందని ఆయన తెలిపారు. గుడివాడ డివిజన్ వెనకబడి పోవడానికి గల కారణాలపై ఆర్డీవో పద్మావతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెడన, పెనమలూరు, గన్నవరం, పామర్రు తదితర మండలాల్లో పేదలందరికీ ఇళ్ల పథకం ప్రగతి తక్కువగా ఉందని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డీఆర్వో ఎం. వెంకటేశ్వర్లు , డ్వామా, గృహ నిర్మాణశాఖ పీడీ జీవి సూర్యనారాయణ, జిల్లా సర్వే అధికారి గోపాల రాజా, కలెక్టరేట్ తాహిసిల్దార్ హరినాథ్, మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

స్మృతివనం పనులను పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం స్మృతి వనం నిర్మాణ పనులు మరింత వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆదేశించారు. నగరంలోని స్వరాజ్ మైదానంలో నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం స్మృతి వనం పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాల వారు గుర్తుంచుకునే విధంగా విజయవాడ నడిబొడ్డున్న 125 అడుగుల డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి డా. బిఆర్ అంబేద్కర్ జన్మదినం రోజున విగ్రహ ఆవిష్కరణ చేయాలని


పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా విగ్రహాన్ని తీర్చిదిద్దేలా పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా 268 కోట్ల రూపాయల నిధులతో స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహాన్ని భావితరాలు స్మరించుకోనేలా నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. విగ్రహ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట కెసిపి ప్రాజెక్టు మేనేజర్ కృష్ణమోహన్ సిబ్బంది ఉన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఈ నెలలో అకాల వర్షాలు రానున్న దష్ట్యా రైతులు తమ పంటల పట్ల తగు జాగ్రత్త వహించాలని గరికపాడు డాక్టర్ కెఎల్ రావు కషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకట సుబ్బయ్య తెలిపారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మిర్చి పంట కల్లాల్లో ఉన్నందున తడిసిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆలాగే కోసిన పంటలను సురక్షిత ప్రాంతాల్లోకి తరలించుకోవాలని సూచించారు. భారీ వర్షాలు రానున్నాయి కావున పిచికారీలు, ఎరువులు వేయడం లాంటి పనులు వానలు వెలిసాక చేపట్టాలని రైతులకు ముందు జాగ్రత్తగా తెలియజేశారు.

ప్రత్యామ్నాయం చూపి రోడ్డు విస్తరణ చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలోని గాంధీ సెంటర్ నందు బుధవారం నందిగామ పట్టణ 11వ వార్డుకు చెందిన స్థానికులు రోడ్డు విస్తరణలో భాగంగా కొన్ని దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారి ఇల్లు తొలగింపునకు గురి అవుతున్నాయని టిడిపి నాయకులు సయ్యద్ రసూల్ ఆధ్వర్యంలో నందిగామ ఆర్డిఓ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి కూడా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ కోర్టు రోడ్డులో ఉన్న చిరు వ్యాపారస్తులు ,రోడ్డు విస్తీరణ పేరుతో షాపులు తొలగించటానికి చూస్తుండటం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు స్థానికులు కొప్పాకుల శ్రీనివాసరావు, సయ్యద్ ఇబ్రహీం, మైనారిటీ నాయకులు, తెదేపా నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో రోడ్ల విస్తరణ పనులు నిష్పక్షపాతంగా చేయాలని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులను బుధవారం ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ పరిశీలించారు. రోడ్ల విస్తరణలో భాగంగా గాంధీ సెంటర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం పైలాన్ వద్ద రోడ్ల విస్తరణకు మెట్లు గార్డెన్ అడ్డంగా ఉండటం తో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు చేరుకున్న అరుణ్ కుమార్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి రోడ్లు విస్తరణ నిష్పక్షపాతంగా జరపమని, అడ్డుగా ఉన్న వాటిని తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జయరాం, వైసీపీ నాయకులు నెలకుదిటి శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసగించిన జగన్ : టిడిపి

ప్రజాశక్తి-నందిగామ: అధికారంలోకి వస్తే మెగా డిఎస్సి ఇస్తామని, విద్యార్థులకు హామీ ఇచ్చి నమ్మించారని, కానీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ ఊసే ఎత్తకపోవడం నిరుద్యోగులను మోసగించడమే అని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామి విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డీఎస్సీ ఇస్తారని నమ్మకంతో ఎన్నో కోచింగ్ సెంటర్ నుండి విద్యార్థులు కోచింగ్ తీసుకుని డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని వీరాస్వామి ఆవేదన వ్యక్తం చేశారు.

కాన్షీరామ్ జయంతి

ప్రజాశక్తి-కంచికచర్ల: బీయస్పీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షీరామ్ జయంతి వేడుకలు బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. కాన్షీరామ్ చిత్ర పటానికి బహుజన రచయితలు వేదిక జిల్లా కన్వీనర్ తంగిరాల సోనీ, సిఐటియు నాయకులు బెజ్జం భూషణం పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అవగాహనతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వినియోగదారులకు అవగాహన కలగజేసినప్పుడే త్వరితగతిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధ్యపడతాయని మండల తహసీల్దార్ నాగరాజు అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం జిల్లా వినియోగదారుల మండలి సభ్యులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావుతో కలిసి వినియోగదారుల అవగాహనకు రూపొందించిన బ్రోచర్స్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ వైద్యశాలలో రోగి హక్కులు, విత్తన కొలుగోలు సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బ్రోచర్స్‌ని ఆవిష్కరించిన తహసిల్దార్ కు ఆయన కతజ్ఞతలు తెలియజేశారు. ఎంపవరింగ్ కన్స్యూమర్స్ తక్లీన్ ఎనర్జీ పై సంవత్సరం కాలం వినియోగదారుల్లో అవగాహన కలగజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

దేవినేని అవినాష్ జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-విజయవాడ: తూర్పు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్, యువనేత దేవినేని అవినాష్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనడానికి 15వ డివిజన్‌కు వచ్చిన అవినాష్‌కు స్థానిక నాయకులు భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికి 36 కిలోల కేక్‌ను కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. 4వ డివిజన్ ఇన్‌ఛార్జ్ గల్లా పద్మావతి క్రేన్‌తో భారీ గజమాల వేశారు. 10, 11 డివిజన్ నాయకులు పార్టీ జెండా ఎగరేసి కేక్ కట్ చేశారు. 5వ డివిజన్ క్రీస్తురాజపురంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. **ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** గుణదలలోని అవినాష్ నివాసంలో ఫాస్ట్ కూల్ ఎసి సంస్థ అధినేత ఆరిఫ్ ఖాన్ ఆధ్వర్యంలో 101 కిలోల భారీ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘం సభ్యులు కె.రవికృష్ణ, తోకల విజయ్, కొల్లూరు వెంకటేశ్వరరావు, అబ్దుల్ రిజ్వాన్, అబ్దుల్ రహీం, సాబీర్, మస్తాన్ పాల్గొన్నారు.



కారుణ్య నియామకాలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ విభాగాల్లో గములలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగ అవకాశం కల్పిస్తూ బుధవారం నగర మేయర్ ఛాంబర్‌లో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి మేయర్ రాయన భాగ్యలక్ష్మి నలుగురికి కారుణ్య నియామకపు ఉత్తర్వుల పత్రాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంలో కమిషనర్ మాట్లాడుతూ విద్యార్హతల ఆధారంగా జూనియర్ అసిస్టెంట్, శానిటరీ మేస్త్రి, పబ్లిక్ హెల్త్ వర్కర్, గర్డ్ నెర్ వంటి ఉద్యోగాలను కేటాయించామన్నారు. ఉత్తర్వులందుకున్న వారు విధి నిర్వహణలో బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅదనపు కమిషనర్ (జనరల్) ఎం శ్యామల పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : అవినాష్

ప్రజాశక్తి-విజయవాడ: పేదలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా వైసిపి పరిపాలన సాగుతోందని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్ పేర్కొన్నారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 15వ డివిజన్ 68వ సచివాలయం పరిధిలోని రామలింగేశ్వర నగర్ కట్ట మీద ప్రాంతంలో ఇంటింటికి వెళ్లిన అవినాష్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కేలండర్‌ను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, వైసిపి నాయకులు వెంకటరెడ్డి, బాలాజీ, చిన్న, అబ్బు, రెహమాన్, కలాం, విశ్వనాథ్, బాల తదితరులు పాల్గొన్నారు.

అందరినీ ఆకట్టుకునేలా 'ధమ్కీ' : విశ్వక్సేన్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: దాస్ కీ ధమ్కీ చిత్రంలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకుల మనసుకు హత్తుకునే విధంగా ఉంటుందని నటుడు విశ్వక్‌సేన్ అన్నారు. దాస్‌కి ధమ్కీ చిత్రం ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలోని ఓ హోటల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్యూయల్ రోల్‌లో తాను నటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తన సినిమాకు తానే కథ రాసుకోవడం, ఇందులో నటించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సినిమా ప్రీ రిలేజ్ ఈవెంట్ ఈ నెల 17వ తేదీన జరుగనుందన్నారు. పాగల్ చిత్రంలో నటించిన నివేదతో ఇది రెండవ సినిమా అని హీరోయిన్ పాత్ర గ్లామర్‌కే పరిమితం కాకుండా కథతో ముడిపడి ఉంటుందన్నారు. ఉగాది రోజున దాస్‌కి ధమ్కీ చిత్రం విడుదలవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో హాస్య నటుడు ఆచంట మహేష్ పాల్గొన్నారు.





ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి-కంచికచర్ల: ఉద్యోగ భద్రత కల్పించటంతో పాటు కనీస వేతనాలు అమలు చేయాలని గ్రామ పంచాయతీ లలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్లు బుధవారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడుకు విజ్ఞప్తి చేశారు. బుధవారం గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పలువురు మంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నో ఏళ్లుగా. గ్రామపంచాయతీలలో కంప్యూటర్ ఆపరేటర్లుగా పని చేస్తున్నామని , చాలీచాలని వేతనాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్య సావధానంగా విని ప్రభుత్వ దష్టికి సమస్యను తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ నారాయణదాసు, ఉపాధ్యక్షుడు కే ధనంజయ, , కోశాధికారి ఎస్ అహమ్మద్ బి , సభ్యులు లావణ్య , రామాంజనేయులు అన్ని జిల్లాల నాయకులు పాల్గొన్నారు

'చలో ఢిల్లీ' జయప్రదం కోరుతూ ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ: హాకర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే నెల 5న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు కోరారు. స్థానిక బీసెంట్ రోడ్డు మహంతి మార్కెట్ ఏరియాలో కరపత్రాలు పంపిణీ చేస్తూ బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ విజయవాడ నగరంలో వేలాది కుటుంబాలు నాలుగైదు దశాబ్దాలుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం


మాట్లాడుతున్న దుర్గారావు

సాగిస్తున్నా...ప్రభుత్వాలకు వీరిని ఆదుకోవాలనే ధ్యాస లేదన్నారు. గుర్తింపు కార్డులు, జగనన్న తోడు, గృహ వసతి, ముద్రా లోను సదుపాయం, విద్యా, వైద్యం తదితర సదుపాయాలు కల్పించాల్సి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపడమే పనిగా పెట్టుకున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ హకర్స్, తోపుడు బండ్ల యూనియన్ (సిఐటియు) నగర ప్రధాన కార్యదర్శి సిహెచ్ మురళి, నగర నాయకులు బాలబొమ్మ లక్ష్మణ, వి.సూరమ్మ, కె.శ్రీను, బి.అంజి, ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'రైతులను మోసగించిన వైసిపి ప్రభుత్వం'


సమావేశంలో మాట్లాడుతున్న ఎం.హరిబాబు

ప్రజాశక్తి-ఘంటసాల

రైతులకు వైసీపీ ప్రభుత్వం అన్యాయం చేసిందని, రైతు సమస్యల పరిష్కారానికై పోరాటాలు చేయటానికి సిద్ధమని కౌలు రైతు సంఘ నేతలు పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి, కొత్తపల్లి, ఘంటసాలపాలెం, ఘంటసాల గ్రామాల్లోని రైతులను, కౌలు రైతులను కలసి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం ఆఫ్ లైన్ కొనుగోలు చేసిన ధాన్యం నగదును చెల్లింపులు ప్రభుత్వం ఇప్పటివరకు చేయకపోవటంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఆనాలోచితంగా రెండు నెలల క్రితం ధాన్యం కొనుగోళు నిలిపివేసి రైతులను అవస్థల పాల్జేస్తోందన్నారు. రైతు అనుకూల ప్రభుత్వంగా చెప్పుకునే వైసీపీ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకపోవటం దారుణమన్నారు. గతంలో ఆఫ్ లైన్ కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్ లైన్ చేయకపోవటంతోనే నగదు పడలేదని రైతులు వాపోతున్నారన్నారు. ప్రభుత్వం, అధికారులు దీని గురించి సరైన సమాధానం చెప్పకపోవటం బాధాకరమన్నారు. ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు కోసూరి శివనాగేంద్రరావు మాట్లాడుతూ ప్రస్తుతం కుప్పలపై ఉన్న కొద్దిపాటి ధాన్యాన్ని మాత్రమే ఆన్ లైన్ చేయటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. రెండు రోజుల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతోపాటు రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. ఆరుగాలం కష్టించిన రైతు ఆర్.బీ.కే ద్వారా ధాన్యం విక్రయించినా రైసు మిల్లులు వారు రైతులను నిలువునా దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఆర్.బీ.కేలో నిర్ణయించిన ధర ఏ మాత్రం అమలు కావటం లేదన్నారు. మిల్లర్లు ఎంత ధర చెబితే అంతకే అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆఫ్ లైన్ లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్ లైన్ చేసి నగదు చెల్లింపులు చేయాలని కోరారు. కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్ధనపూడి మధు, జిల్లా కమిటీ సభ్యులు వాకా రామచంద్రరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యకులు ఎండి.కరీముల్లా, రైతు సంఘం జిల్లా నాయకులు వై.నరసింహారావు, ఘంటసాల మండల సీఐటీయూ నాయకులు మోర్ల రామాంజనేయులు, రైతులు యార్లగడ్డ వీరభద్రరావు, బసవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనేలా చూడండి

పెదపూడి శివకుమారి రైతు



ధాన్యం నూర్పిడి చేసి పది రోజులైంది. ఇప్పటికీ కళ్ళంలోనే ఉండిపోయాయి. ఆర్.బి.కెలు చుట్టూ తిరిగి విసుకొస్తోంది. పది రోజుల నుంచి కూలీ నాలి మానుకుని ధాన్యానికి కాపలాగా పొలంలోనే ఉంటున్నాం. మా ధాన్యాన్ని కొనేలాగా చూడండి.

డబ్బులు ఇప్పించండి

మేడంకి వెంకటేశ్వరరావు కౌలు రైతు



ఆర్ బి కే ద్వారా ఆఫ్‌లైన్‌లో ధాన్యాన్ని మిల్లుకు తోలాను. 40 రోజులైంది. ఇప్పటివరకు ఆన్లైన్లో నమోదు చేయకపోవడం వల్ల దాన్ని డబ్బులు రాలేదు. వ్యవసాయ కూలీలకు కొంత చెల్లించాలి. అప్పుల వాళ్లు ఇంటికి వచ్చి గొడవ చేస్తున్నారు. ధాన్యం డబ్బులు ఇప్పించండి.

అమ్ముకోవడానికి ఇంతలా ఎప్పుడూ కష్టపడలేదు

అచంట బసవేశ్వరావు, రైతు



రైతుగా ధాన్యం అమ్ముకోవడానికి ఈ విధంగా ఎప్పుడూ కష్టపడలేదు. కుప్పనూర్చి పది రోజులు ఆర్ బి కే చుట్టూ తిరిగితే ఆన్లైన్లో నమోదు చేసి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న వీరంకి లాకులు వద్ద ఉన్నమిల్లుకి తీసుకెళ్లాలన్నారు. అక్కడి వాళ్లుమాకు పక్కనే రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మిల్లుకి పంపిస్తున్నారు. ఈ విధానం రైతులపై గుదిబండగా మారింది.

స్మార్ట్ ఫోన్ల మరమ్మతులకు 4 సర్వీస్ సెంటర్లు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పాటు వాలంటీర్లకు సరఫరా చేసిన స్మార్ట్ ఫోన్లకు మరమ్మతులు చేపట్టనున్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముంగిట చేర్చుటకు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పాటు వాలంటీర్లకు స్మార్ట్ ఫోన్లను సరఫరా చేసిందని పేర్కొన్నారు. గుడివాడలో సెల్ఫీ టెక్నో సర్వీసెస్, మచిలీపట్నంలో లక్ష్మీ గణపతి కమ్యూనికేషన్స్, విజయవాడలో క్యూ డిజి సర్వీసెస్ లిమిటెడ్, సుమన్ టెలికాం వంటి సర్వీస్ సెంటర్లలో సేవా శిబిరాలు కొనసాగుతాయన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత శంకరంపాడు జట్టు

ప్రజాశక్తి - గుడివాడ/నందివాడ

వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లపోతు వెంకట కృష్ణారావు మెమోరియల్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌కు విశేష స్పందన లభించిందని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. గత మూడు రోజులుగా నడుస్తున్న మండలస్థాయి క్రికెట్ టోర్నమెంటు బుధవారంనాడు ముగిసింది. వెనిగండ్ల రాము ప్రారంభించిన క్రికెట్ టోర్నమెంటులో 16టీమ్‌లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో శంకరంపాడు జట్టు విన్నర్ గా నిలువగా ఇలపర్రు జట్టు రన్నర్‌గా నిలిచిందన్నారు. టోర్నమెంటు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు వెంకట కష్ణారావు భార్య విజయలక్ష్మి, కుమార్తె సునీత, శంకరంపాడు సర్పంచ్ కైలే సుబ్బారావు, తుమ్మలపల్లి సర్పంచ్ రాధాకృష్ణ, రుద్రపాక సర్పంచ్ రాజు,


విజేతలను అభినందిస్తున్న వెనిగండ్ల రాము

టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు సత్యసాయి, వెనిగండ్ల ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త తమ్మరెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఎం.పి.టీ ఉప్పల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బొర్రా సత్యనారాయణ, పర్వతనేని రాజాబాబు, పోలుకొండ సర్పంచ్ మానేపల్లి ఝాన్సీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి రాజధానికే కట్టుబడి ఉన్నాం : సోము వీర్రాజు

గుడివాడ : రాష్ట్ర రాజధాని అమరావతి కాబట్టే ఈ ప్రాంత అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేశామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. బుధవారం స్థానిక పాటిమీదనున్న బిజెపి కార్యాలయంలో బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ బలోపేతంపై జిల్లా కమిటీ సభ్యులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమంపైనే ప్రధాని నరేంద్రమోదీ దృష్టి పెట్టడం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక నిధులు రూ.3లక్షల కోట్లు కేటాయించారన్నారు. జనసేనతో కలిసి ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తమ పార్టీ సిద్ధాంతం



మాట్లాడుతున్న సోము వీర్రాజు

కుటుంబ పాలనకు వ్యతిరేకమన్నారు. అమరావతి రాజధాని ఈ ప్రాంతాభివృద్ధి కోసం 25 ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టామన్నారు. 14,15వ ఆర్థిక సంఘం నిధులు రూ.10వేల కోట్లు విడుదల చేశామన్నారు. ఎన్‌ఆర్‌జిఎస్ నిధులతో 30 వేల కుట్టుంబాలకు అసరా అయిందన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ, జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, పట్టణాధ్యక్షుడు అంగడాల సతీష్, జిల్లా నాయకులు వల్లపర్ల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీనియర్ రెసిడెంట్ పోస్టులకు ఇంటర్వ్యూలు

మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్స్ డాక్టర్స్ నియామకానికి 18న ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకూ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ కుమారి తెలిపారు. జనరల్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ఛాంబరులో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. జనరల్ మెడిసిన్ 3, జనరల్ సర్జరీ 3, అనాటమీ 5, ఫిజియోలాజి 3, బయోకెమిస్ట్రీ 4, ఫార్మకాలజీ 4, మైక్రో బయాలజీ 4, పాథాలజీ 5, ఫోరెన్సిక్ మెడిసిన్ 3, కమ్యూనిటీ మెడిసిన్ 4, పిడియాట్రిక్స్ 1, రెస్పిరేటరీ మెడిసిన్ 1, ఈ.ఎస్.టి 1, ఆప్తమాలాజి 1, అనస్థీషియా 1, రేడియాలజీ 2, ఎమర్జెన్సీ మెడిసిన్ 6 ఖాళీలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు.

అర్జునుడుకు ఘననివాళి



అర్జునుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం

శాసనమండలి సభ్యులు, గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, జాతీయ క్రమశిక్షణా సంఘం చైర్మన్ కీర్తిశేషులు బచ్చుల అర్జునుడు సంతాప సభ గురువారం గన్నవరంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, రాష్ట్ర నీటిపారుదల సంఘం అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, బాపులపాడు మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు దండు సుబ్రహ్మణ్యరాజు, గుజర్లపూడి బాబూరావు, పార్టీ సీనియర్ నాయకులు బొప్పన హరికృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరుచూరి నరేష్, నాలుగు మండలాల ముఖ్య నాయకులు పాల్గొని అర్జునుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అర్జునుడు శక్తి వంచన లేకుండా కృషి చేశారని చిన్నా తెలిపారు. రానున్న రోజుల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి టిడిపి గెలుపొందడం ఖాయమని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, నాయకులకు అందరూ అండగా నిలుస్తామన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థులకు కరాటేలో పతకాలు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం)

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో హనుమాన్ జంక్షన్‌కు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు బహుమతులు సాధించడం అభినందనీయమని హెచ్‌ఎం. రాజేష్ అన్నారు. గురువారం స్కూలులో జరిగిన కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థులు అభినందన కార్యక్రమం జరిగింది. రాజేష్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో శ్రీ జోహార్ లాల్ నెహ్రూ మెమోరియల్ ఇంటర్ స్టేట్ ఇన్విటేషల్ కరాటే దూ ఛాంపియన్ షిప్ 2023 గాను రాష్ట్రస్థాయిలో ఈనెల 12న అకాడమీ ఆఫ్ షార్ట్ కాన్ కరాటే డు ఇండియా పోటీలు నిర్వహించారన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి 600 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో స్థానిక హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. గౌతమ్ వర్మ బంగారు పతకం, చైత్రిక, గుణవర్ధన్ కాంస్య, తనుశ్రీ, హరినాథ్ రజిత పతకాలు, ప్రశంసాపత్రాలను సాధించారని వివరించారు. ఈ సందర్భంగా రీజినల్ ఇన్‌ఛార్జి ఎస్.పార్థసారథి, హైస్కూల్ డీన్ చిట్టిబాబు, ప్రైమరీ ఇన్చార్జ్ ఆమంత, సి బ్యాచ్ ఇంచార్జ్ మురళీకృష్ణ, ఏవో రమణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, కరాటే మాస్టర్ శ్రీనుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



విజేతలను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

నవరత్న పథకాలతో పేదలకు ఎంతో మేలు

పమిడిముక్కల ఎంపిపి కాసాని వేదసుప్రజ

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కాసాని వేదసుప్రజ

నవరత్న పథకాలకు అన్ని తరగతుల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పమిడిముక్కల ఎంపిపి కాసాని వేద సుప్రజ అన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాలపై అవగాహన నిమిత్తం మండలంలోని వీరంకిలాకులో బుధవారం వాలంటీర్లు, గృహసారథులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ నిరంతరం అభివృద్ధే ధ్యేయంగా కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల మండల సచివాలయాల కన్వీనర్ పరసా జగన్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, సచివాలయ సిబ్బంది, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.



అవుట్ ఫాల్ డ్రెయిన్ల పరిశీలన

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, బుధవారం వించిపేట నైజంగేటు, కంసాల్ పేట, ఓల్డ్ రాజరాజేశ్వరీ పేట, న్యూ రాజరాజేశ్వరీ పేటల్లోని మేజరు అవుట్ ఫాల్ డ్రెయిన్లు, భవానీపురంలోని ఖాళీ స్థలాన్ని, హౌసింగ్ బోర్డు కాలనీలోని డ్రెయిన్ల పంపింగ్ స్టేషన్లను పరిశీలించారు. కార్పొరేటర్లు శిరంశెట్టి పూర్ణచంద్రరావు, యలకల చలపతిరావు, ఇఇలునారాయణమూర్తి, ఏఎస్ఎన్.ప్రసాద్, హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

19న తిరువూరులో సిఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారానికి వాయిదా పడిందని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, నుజివీడు ఆర్‌డివో వైవి ప్రసన్న లక్ష్మి, డ్వామా పీడీ జె.సునీత, డిఎస్‌వో కోమలి పద్మ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.సుహాసిని, గిరిజన సంక్షేమ అధికారి యం రుక్మాందగయ్య, సాంఘీక సంక్షేమ అధికారిని ఎన్‌వి విజయభారతి, సమాచార పౌర సంబంధాల అధికారి ఎం.సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా Vijayawada VIII Addl. District Sessions Court వారి Cr.No.357/2011, C.C. No. 623/2013, CR/A : 252/2019 U/S 324 IPC కేసులో Non bailable Warrent ముద్దాయి అయిన Kota Nagaraju, S/o Babu Rao, A/32, C/ Mala, Addr : Ammireddygudem (V), Gampalagudem (M), NTR (Dist.) అను అతను కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. అతనిపై Vijayawada VIII Addl. District Sessions Court వారిచే ప్రకటించబడిన నేరస్తుడిగా పరిగణించి ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచమని ఆదేశించినది. కావున ఈ పేపరు ప్రకటన వెలువడిన 30 (నెల) రోజులలోపు Vijayawada VIII Addl. District Sessions Court లో గాని Penamaluru PS లో గాని లొంగిపోవలసినదిగా తెలియజేయడమైనది. లేనియెడల Sec 23 Cr.PC ప్రకారం కోర్టువారు ముద్దాయి ఆస్తిని జప్తు చేయుదురు. ప్రకటించబడిన నేరస్తుడైన Kota Nagaraju ఆచూకి తెలిసిన వారు కృష్ణాజిల్లా, పెనమలూరు పోలీస్‌స్టేషన్ వారికి తెలియజేయవలెను.

ఇట్లు
స్టేషన్ హౌస్ ఆఫీసర్,
పెనమలూరు పోలీస్‌స్టేషన్,
కృష్ణాజిల్లా.
సెల్ : **94906 19468**

దస్తావేజులు పోయినవి

బాపట్ల సుబ్బారావు (లేట్) గారి భార్య బాపట్ల వెంకటేశ్వరమ్మ అను నేను 13-03-2023 వ తేదీ ఉదయం నా ఆస్థి తాలూకా ఒరిజినల్ దస్తావేజులను జిరాక్స్ తీయించేందుకు నా కుమారుడితో కలిసి ద్విచక్ర వాహనంపై గండిగుంట నుండి ఉయ్యూరుకు రాగా జిరాక్స్ తీయించే సమయంలో 3-12-2018 వ తేదీన విజయవాడకు చెందిన కొండపల్లి వెంకట దుర్గాప్రసాద్ గారి భార్య కొండపల్లి లక్ష్మీ వారి వద్ద నుండి దస్తావేజు నెంబర్ 4389/2018 ద్వారా విక్రయం పొందిన ఆస్థి తాలూకా 1304/2012 నెంబర్ గల లింకు దస్తావేజు కనిపించలేదు. మధ్యలో ఎక్కడ జారిపోయిందోనని మార్గం మధ్యలోనూ చుట్టుపక్కల ఎంత వెతికినను, విచారించినను దొరకలేదు. కావున నా యందు దయవుంచి 13-04-2012 నెంబర్ గల ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల కింది అడ్రస్ కు ఆచూకీ తెలపగలరు.

ఇట్లు
బాపట్ల వెంకటేశ్వరమ్మ
W/o బాపట్ల సుబ్బారావు (లేట్)
డోర్ నెంబర్1-23/1 గండిగుంట,
ఉయ్యూరు మండలం, కృష్ణా జిల్లా. ఆంధ్రప్రదేశ్.
సెల్ నెం - **8328697375**

గ్రామపంచాయతీ కార్యాలయం, కూనపరాజుపర్వ

రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన **తేది:14-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, రెడ్డిగూడెం మండలం, కూనపరాజు పర్వ గ్రామ పంచాయితి నందు 2023-2024 సం॥నకు అనగా ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.24-03-2023 వ తేదీ ఉదయం 11 గం॥లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 2 గం॥లకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పనివివరాలు	కావలసిన సిబ్బంది	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	3	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
2.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
3.	స్వీపర్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-

గమనిక : ప్రస్తుతం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం// మాతంగి వెంకటేశ్వరరావు
సర్పంచ్
గ్రామ పంచాయతి, కూనపరాజుపర్వ

సం// వి.రవికుమార్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, కూనపరాజుపర్వ

గ్రామపంచాయతీ కార్యాలయం, పాతనాగులూరు

రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన **తేది:14-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, రెడ్డిగూడెం మండలం, పాతనాగులూరు గ్రామ పంచాయితి నందు 2023-2024 సం॥నకు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ దిగువ తెలిపిన విధులు నిర్వహించుటకు గాను ది.24-03-2023 వ తేదీ ఉదయం 11 గం॥లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 2 గం॥లకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పనివివరాలు	కావలసిన సిబ్బంది	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	2	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
2.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
3.	శానిటేషన్ (స్వీపర్)	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-

గమనిక : ప్రస్తుతం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం// కొలుసు వెంకటేశ్వరరావు
సర్పంచ్
గ్రామ పంచాయతి, పాతనాగులూరు

సం// ఎస్‌కె.మీరాసాహెబ్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, పాతనాగులూరు.

గ్రామపంచాయతీ కార్యాలయం, కుదప

రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన **తేది:14-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, రెడ్డిగూడెం మండలం, కుదప గ్రామ పంచాయితి నందు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ దిగువ తెలిపిన విధులు నిర్వహించుటకు గాను ది.23-03-2023 వ తేదీ ఉదయం 11 గం॥లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ విధులు నిర్వహణకై టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం॥లకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పనివివరాలు	కావలసిన సిబ్బంది	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	2	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
2.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
3.	స్వీపర్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-

గమనిక : ప్రస్తుతం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం// బలగాని రాధమ్మ
సర్పంచ్
గ్రామ పంచాయతి, కుదప

సం// వి.రవికుమార్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, కుదప

గ్రామపంచాయతీ కార్యాలయం, శ్రీరాంపురం

రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన **తేది:14-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, రెడ్డిగూడెం మండలం, శ్రీరాంపురం గ్రామ పంచాయితి నందు 2023-2024 సం॥నకు అనగా ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులు నిర్వహించుటకు గాను ది.24-03-2023 వ తేదీ ఉదయం 11 గం॥లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 2 గం॥లకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పనివివరాలు	కావలసిన సిబ్బంది	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	3	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
2.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
3.	శానిటేషన్ (స్వీపర్)	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-

గమనిక : ప్రస్తుతం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం// అట్లూరి శ్రీనివాసరావు
సర్పంచ్
గ్రామ పంచాయతి, శ్రీరాంపురం

సం// ఎస్‌కె.మీరాసాహెబ్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, శ్రీరాంపురం

గ్రామపంచాయతీ కార్యాలయం, రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన **తేది:14-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం గ్రామ పంచాయితి నందు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులు నిర్వహించుటకు గాను ది.21-03-2023 వ తేదీ ఉదయం 11 గం॥లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 2 గం॥లకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పనివివరాలు	కావలసిన సిబ్బంది	పనికాలము	ధరావత్తు
1.	పిడబ్ల్యుఎస్ స్కీం నిర్వహణ	3	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
2.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
3.	స్వీపర్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-

గమనిక : ప్రస్తుతం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం// మల్లాది రాణి
సర్పంచ్
గ్రామ పంచాయతి, రెడ్డిగూడెం

సం// వి.రవికుమార్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, రెడ్డిగూడెం

గ్రామపంచాయతీ కార్యాలయం, ముచ్చినపల్లి

రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన **తేది:14-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, రెడ్డిగూడెం మండలం, ముచ్చినపల్లి గ్రామ పంచాయితి నందు 2023-2024 సం॥నకు అనగా ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులు నిర్వహించుటకు గాను ది.24-03-2023 వ తేదీ మధ్యాహ్నం 1 గం॥లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం॥లకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పనివివరాలు	కావలసిన సిబ్బంది	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	3	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
2.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
3.	శానిటేషన్ (స్వీపర్)	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-

గమనిక : ప్రస్తుతం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం// దేవళ్ళ జమలయ్య
సర్పంచ్
గ్రామ పంచాయతి, ముచ్చినపల్లి

సం// ఎస్‌కె.మీరాసాహెబ్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, ముచ్చినపల్లి.

గ్రామపంచాయతీ కార్యాలయం, మద్దులపర్వ

రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన **తేది:15-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, రెడ్డిగూడెం మండలం, మద్దులపర్వ గ్రామ పంచాయితి నందు 2023-2024 సం॥నకు అనగా ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.21-03-2023 వ తేదీ మధ్యాహ్నం 1 గం॥లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3 గం॥లకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. పూర్తి వివరాలకు కార్యాలయం పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పనివివరాలు	కావలసిన సిబ్బంది	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	3	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
2.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
3.	శానిటేషన్ (స్వీపర్)	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-

గమనిక : ప్రస్తుతం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం// వెలివెల నాగేంద్రం
సర్పంచ్
గ్రామ పంచాయతి, మద్దులపర్వ

సం// ఎస్‌కె.మీరాసాహెబ్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, మద్దులపర్వ

గ్రామపంచాయతీ కార్యాలయం, అన్నేరావుపేట

రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన **తేది:15-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామ పంచాయితి నందు 2023-2024 సం॥నకు అనగా ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.24-03-2023 వ తేదీ మధ్యాహ్నం 1 గం॥లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3 గం॥లకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. పూర్తి వివరాలకు కార్యాలయం పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పనివివరాలు	కావలసిన సిబ్బంది	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	3	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
2.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
3.	శానిటేషన్ (స్వీపర్)	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-

గమనిక : ప్రస్తుతం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం// బాణావతు ప్రశాంతి
సర్పంచ్
గ్రామ పంచాయతి, అన్నేరావుపేట

సం// వై.శివరంగారావు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి,అన్నేరావుపేట

గ్రామపంచాయతీ కార్యాలయం, రుద్రవరం

రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన **తేది:15-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, రెడ్డిగూడెం మండలం, రుద్రవరం గ్రామ పంచాయితి నందు 2023-2024 సం॥నకు అనగా ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.20-03-2023 వ తేదీ మధ్యాహ్నం 1 గం॥లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3 గం॥లకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. పూర్తి వివరాలకు కార్యాలయం పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పనివివరాలు	కావలసిన సిబ్బంది	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	2	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
2.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
3.	శానిటేషన్ (స్వీపర్)	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-

గమనిక : ప్రస్తుతం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం// జరభల ఛాంధీ
సర్పంచ్
గ్రామ పంచాయతి, రుద్రవరం

సం// ఎస్‌కె.మీరాసాహెబ్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, రుద్రవరం

గ్రామపంచాయతీ కార్యాలయం, నాగులూరు

రెడ్డిగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన **తేది:15-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, రెడ్డిగూడెం మండలం, నాగులూరు గ్రామ పంచాయితి నందు 2023-2024 సం॥నకు అనగా ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.23-03-2023 వ తేదీ మధ్యాహ్నం 1 గం॥లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3 గం॥లకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. పూర్తి వివరాలకు కార్యాలయం పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పనివివరాలు	కావలసిన సిబ్బంది	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	3	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
2.	ఎలక్ట్రీషియన్	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-
3.	శానిటేషన్ (స్వీపర్)	1	01-04-2023 నుండి 31-03-2024	1,000/-

గమనిక : ప్రస్తుతం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.


సం// ఎం.వి.ఎస్.నాగేశ్వరరావు
సర్పంచ్
గ్రామ పంచాయతి, నాగులూరు.

సం// వై.శివరంగారావు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, నాగులూరు

కోనేరు రంగారావుకు ఘననివాళి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనులో పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ఉపముఖ్యమంత్రి కోనేరు రంగారావు 13వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లాం తాంతియకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగారావు సామాన్య కుటుంబం నుంచి వచ్చిన గొప్ప అభ్యుదయవాదిగా పేర్కొన్నారు. సర్పంచి, ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రిగా రాష్ట్రప్రజలు, కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలు అందిచారన్నారు. పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి లింగాల సుధాకరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యర్శి, నగర కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొడమంచిలి చంద్రశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎండి దాదా సాహెబ్, రాష్ట్రమైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఫిరోజ్, పీసిసి మెంబర్ నలబ్రోలు కుమారీ, విజయవాడ సిటీ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ యు జోషెఫ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న లాంతాంతియాకుమారి తదితరులు

త్వరలో కెబిఆర్‌లో స్వల్పకాలిక కోర్సులు ప్రారంభం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రధాన మంత్రి కౌశల్ వికాస యోజన పిఎంకెఈవై 4.0 పథకంలో భాగంగా గుడివాడ కెబిఆర్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో (ఐటిఐ) స్కిల్ హు ఇనిషియేటివ్ అధ్వర్యంలో స్వల్పకాలిక కోర్సులు ప్రారంభిస్తున్నట్లు ప్రధానాధికారి కోనేరు గోపాలకృష్ణ చౌదరి తెలిపారు. అభ్యర్థులు పదో తరగతి పాసై ఉండాలని పేర్కొన్నారు. అసిస్టెంట్ టెక్నీషియన్ ఎయిర్ కండిషనింగ్, సోలర్ పానల్ ఇన్స్టాలేషన్ టెక్నీషియన్, మ్యానువల్ మెటల్ ఆర్క్ వెల్డింగ్, ఎలక్ట్రీషియన్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు శిక్షణా ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు పాన్, ఆధార్ కార్డు, ఎస్ఎస్‌సి సర్టిఫికెట్, బ్యాంకు అకౌంటు మొదటి పేజీ, పాస్ పోర్ట్ ఫోటోలతో ఈనెల 27లోగా గుడివాడలోని చౌదరిపేటలోని కెబిఆర్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో తమ దరఖాస్తులు అందజేయాలని కోరారు. మిగతా వివరాలకు ఫోన్ : 08674-295953, సెల్ : 8555952320లో సంప్రదించాలని సూచించారు.

వ్యాన్ బోల్తా : 8 మందికి గాయాలు

మొవ్వ : పమిడిముక్కల మండలం మేడూరు నుంచి చల్లపల్లి మండలం రామానగరానికి ప్రయాణికులతో వెళ్తున్న వ్యాన్ మొవ్వలోని విద్యుత్ సబ్‌స్టేషన్ దాటిన తర్వాత అదుపుతప్పి వంట బోదెలోకి బోల్తా కొట్టిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం చల్లపల్లి మండలం రామానగరానికి చెందిన కుటుంబ సభ్యులు మేడూరు గ్రామంలో జరిగిన కార్యక్రమానికి హాజరై తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో మొవ్వ దగ్గరికి రాగానే వ్యాన్ అదుపుతప్పి పంటబోదేలోకి బోల్తా కొట్టింది.

జనసేన సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు : రాయపూడి

ప్రజాశక్తి-అవనిగడ్డ

మచిలీపట్నంలో జరిగిన జనసేన పార్టీ పదో ఆవిర్భావ సభకు అవనిగడ్డ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలకు ఆ నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ధన్యవాదాలు తెలిపారు. విజయవంతం చేసిన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, రాష్ట్ర ప్రజలకు కష్ణాజిల్లా కమిటీ తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజల్లో పరివర్తన కోసం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు అందర్నీ ఆలోచించే విధంగా ఉందని పేర్కొన్నారు. నీతివంతమైన పరిపాలన కోసం అవినీతి నాయకులను తుద ముట్టించేందుకు పవన్ కళ్యాణ్ పిలుపుతో ప్రభంజనంగా ప్రజలకు ముందుకు రావాలని కోరారు. మచిలీపట్నం ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ శక్తివంచన లేకుండా కృషిచేశారని వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ జాషువా, బందరు డిఎస్పి మాసం భాష, మీడియా సోదరులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

21న ఆశా ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక డిఎం అండ్ హెచ్‌ఓ కార్యాలయం వద్ద ఈ నెల 21 వ తేదీ ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహిస్తామని జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ కోశాధికారి కిరణ్మయి తెలిపారు. వివిధ డిమాండ్ల పరిష్కారం కోరుతూ బుధవారం పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంజీవరావుకు వినతి పత్రం సమర్పించారు. ఎపి ఆశా వర్కర్లు యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 21వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చిందని కిరణ్మయి పేర్కొన్నారు. గత 15 ఏళ్ళుగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద గర్భిణీ బాలింతలు, శిశువులకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశావర్కర్లు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఆయా ఏరియాల్లో అధికారులకు అవసరమైన సమాచారం ఇవ్వడం, అత్యవసర సమయాల్లో ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్యసేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ జయరావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు, ఉద్యోగ భద్రత, ఆశాల నియామకాల బాధ్యత ప్రభుత్వమే చేపట్టి రాజకీయ జోక్యం నివారించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు అనారోగ్యం వస్తే అత్యవసర సమయాల్లో పర్మిషనుతో కూడిన సాధారణ సెలవులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.


వైద్యాదికారికి వినతిపత్రాన్ని ఇస్తున్న ఆశా ఉద్యోగులు

మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: పేద ప్రజల ఆకలి తీర్చేందుకు మొబైల్ అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయని మాజీ కార్పొరేటర్, టిడిపి నాయకులు పత్తి నాగేశ్వరరావు తెలిపారు.



టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, మైనార్టీ నాయకులు నాగుల్ మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ 110వ రోజు బుధవారం 43వ డివిజన్ భవానీపురం ఐరన్ యార్డ్ రామాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామా దేవరాజు, వల్లభనేని ప్రసన్న లక్ష్మి, శివాజీ, పెద్ది సతీష్, ఈగల సాంబ, పేరం సత్యనారాయణ, గుణపర్తి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నున్నలో ఒకే రోజు రెండు చోరీలు

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: నున్న లోయబాట రోడ్డులో మంగళవారం అర్ధరాత్రి రెండు చోరీలు జరిగాయి. ఒక కిరాణా షాపులో రూ.12 వేలు నగదును అపహరించగా, సిమెంట్ దుకాణంలో రూ.36 వేలు విలువైన సిమెంట్ బస్తాలను అపహరించుకుని వెళ్లారు. పోలీసుల కథనం ప్రకారం ఈ రెండు చోరీలో అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగాయి. సంకా అచ్యుతరావు తన ఇంటి ఎదుట కిరాణా షాపు నిర్వహిస్తున్నాడు. మంగళవారం రాత్రి వ్యాపార లావాదేవీలు ముగిసిన తర్వాత దుకాణం మూసేశారు. బుధవారం ఉదయం షాపు తెరిచేందుకు వెళ్లగా తాళాలు బద్దలు కొట్టి ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. పోలీసుల సమక్షంలో షాపును ఓపెన్ చేసి చూడగా, దుకాణంలోని రూ.12 వేలు అపహరణకు గురైనట్లు గుర్తించారు. అలాగే అదే రోడ్డులో పురంశెట్టి మురళీ అనే యువకుడు సిమెంట్ దుకాణం నిర్వహిస్తుండగా, అందులో రూ.36 వేలు విలువైన సిమెంట్ బస్తాలు దొంగతనానికి గురైనట్లు గుర్తించారు. ఈ రెండు ఘటనలపై నున్న రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోళ్ల ఫారంలో కెమికల్ స్ప్రే

ఇద్దరు చిన్నారులకు అస్వస్థత

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: నున్న లోయబాట రోడ్డులో ఉన్న ఒక కోళ్ల ఫారంలో కెమికల్ స్ప్రే చేయడం వల్ల, ఆ వాసనకు చుట్టుపక్కల ఇళ్లలో ఉన్న ఇరువురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. కెమికల్ వాసన ఘాటుగా ఉన్నందున ఆ వాసనకు చిన్నారులకు వాంతులు కావడంతో పాటు శరీరంపై దద్దుర్లు వచ్చాయి. దీంతో కటుంబ సభ్యులు వారిని విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రులలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ఈ ఘటనతో ఇళ్ల మధ్యలో ఉన్న కోళ్లఫారాన్ని తక్షణమే తొలగించాలంటూ స్థానికులు నున్న పంచాయతీ అధికారులకు విన్నవించారు. గ్రామానికి చెందిన వ్యక్తి కొన్నాళ్లగా లోయబాట రోడ్డులో ఇళ్ల మధ్యలో కోళ్ల ఫారం నిర్వహిస్తున్నాడు. కొత్తగా కోడి పిల్లలను దించే ఉద్దేశంతో కెమికల్‌ను స్ప్రే చేశారు. ఆ వాసనకు ఫారంనకు సమీపంలోని ఇళ్లలోని చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. స్థానికులు ఈ విషయంపై ఫారం నిర్వాహకుడితో మాట్లాడగా వాదనకు దిగాడు. దీంతో పంచాయతీ కార్యదర్శి జిటివి రమణకు స్థానికులు ఫిర్యాదు చేశారు. తక్షణమే ఇళ్ల మధ్యలో ఉన్న కోళ్ల ఫారాన్ని తొలగించాలని కోరారు.

హిందీ పరీక్షలో కౌసర్ ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు: దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఫిబ్రవరి నెలలో నిర్వహించిన హిందీ లోయర్ పరీక్షల



ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ పరీక్షల్లో నాల్గవది అయిన ప్రవేశిక పరీక్షలో తిరువూరు విద్యార్థిని షేక్ సనా అంజుమ్ కౌసర్ 300 మార్కులకు గాను 189 మార్కులు సాధించి తిరువూరు, గంపలగూడెం మండలాల్లో ప్రథమ స్థానంలో నిలిచిందని దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రథమ శ్రేణి ప్రచారక్ రేపాక రఘునం దన్ తెలిపారు. ఈసందర్భంగా కౌసర్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

17న మున్సిపల్ కార్మికుల ధర్నా



కార్మికులతో మాట్లాడుతున్న బోయి సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఈ నెల 17వ తేదీన జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు పశ్చిమ నగర ఉపాధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు పిలుపునిచ్చారు. బుధవారం పశ్చిమంలోని పలు డివిజన్లలో సిఐటియు ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. చేపల మార్కెట్ కొత్తపేట, గొల్లపాలెం గట్టు ప్రాంతాలలోని కార్మికులతో బోయి సత్యబాబు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రద్దు చేసిన సంక్షేమ పథకాలు వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.. ఆదివారంయ విజయవాడ నగరంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు పూర్తి సెలవు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పిఎఫ్, ఈఎస్ఐలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, క్లాప్ డ్రైవర్స్‌కు రూ. 18,500 జీతం అమలు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 17న జరుగుతున్న ఆందోళనలో భాగంగా విజయవాడ మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో కార్మికులందరూ పెత్తఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ జగదీష్, పోలయ్య, ఎం.దుర్గ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆశాలను పర్మినెంట్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-మైలవరం: ఆశా వర్కర్లందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని చంద్రాల పీహెచ్సీ వద్ద కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలందిస్తున్న ఆశాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలేదని విమర్శించారు. ఆశాలకు సంబంధం లేని పనులు చేయిస్తూ, కొంతమంది అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 60 సంవత్సరాల నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు జి.సంతోషం, దుర్గ, శైలజ కె.రమణ, తెరెజమ్మ విజయ, జయ తదితరులు పాల్గొన్నారు.

'మైనార్టీలపై పవన్‌ది కపట ప్రేమ'

ప్రజాశక్తి-వన్‌టౌన్: బిజెపితో ప్రత్యక్షంగా, టిడిపితో పరోక్షంగా అంటకాగుతున్న పవన్ కళ్యాణ్ జనసేన ఆవిర్భావ సభలో ముస్లిం మైనారిటీలపై అలవికాని ప్రేమను ప్రదర్శిస్తూ కపట నాటకం ఆడుతున్నాడని జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దిన్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముస్లింలపై దాడులు జరిగితే బిజెపితో పొత్తు తెగతెంపులు చేసుకుంటానంటూ మాట్లాడటాన్ని గౌస్ మొహిద్దిన్ ఖండించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో మైనారిటీలపై దాడులు జరిగినప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఇకనైనా పవన్ కళ్యాణ్ సినిమా ట్రిక్ మాయమాటలు కట్టి పెట్టాలన్నారు.

సహస్ర చండీయాగం బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం ఆధ్వర్యంలో వచ్చే నెల 27 నుంచి నిర్వహించనున్న సహస్ర చండీ యాగం ఆహ్వాన పత్రికను బుధవారం



విజయవాడ నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటాకు శక్తి పీఠాధిపతి శ్రీ కరుమారి దాసు బుధవారం అందజేశారు. అనంతరం సిపి చేతుల మీదుగా చండీయాగం బ్రోచర్‌ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి యేమినేని వెంకటరమణ, కరుమారి అమ్మన్ చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు. అనంతరం ఎస్‌బి ఏసిపి వివివి ఎన్ ప్రసాద్, విజయవాడ క్రైం ఏడిసిపి వెంకటరత్నం, విజయవాడ వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి ఆర్.రామచంద్రరావులకు ఆహ్వానపత్రికలను అందజేశారు.

'ట్రస్టు'లో రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జరీ సేవలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: నగరంలోని ట్రస్టు హాస్పటల్స్‌లో ఆర్థోపెడిక్ రోబోటిక్ సర్జరీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ట్రస్టు హాస్పటల్ చైర్మన్ డాక్టర్ యు.వెంకటరమణ తెలిపారు. నగరంలోని హాస్పటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థోపెడిక్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ యు.భార్గవ్‌రామ్ ట్రస్టు హాస్పటల్స్‌లో రోబోటిక్ సర్జరీ సేవలను అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల తమ హాస్పటల్‌లో ఓమహిళకు రోబోటిక్ సర్జరీ నిర్వహించి రెండు మోకాళ్ల మార్పిడి చేసినట్లు తెలిపారు. రెండుకాళ్లు వంకరపోయి తీవ్రమైన కాళ్ల నొప్పులతో నడవలేని స్థితిలో ఉన్న 56 సంవత్సరాల మహిళకు మోకాళ్ల మార్పిడి చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. తమ హాస్పటల్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక సదుపాయాల ద్వారా రోగులకు మెరుగైన చికిత్సలను అందిస్తున్నామన్నారు. ప్రముఖ రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్



యు.భార్గవ్ రామ్ మాట్లాడుతూ సాదారణ విధానంలో ఈశస్త్ర చికిత్స అత్యంత క్లిష్టమైనదిగా ఉండేదన్నారు. రోబోటిక్ సాంకేతిక సహాయంతో ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆటోమేటిక్ విధానంలో సర్జరీ నిర్వహించినట్లు తెలిపారు. ఈసమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్ నిశాంత్ పాల్గొన్నారు.

64వ డివిజన్లో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-సింగ్‌నగర్: 64వ డివిజన్లో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నిత్యావసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్నాయని, విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్ను గతంలో ఎన్నడూ లేని విధంగా పెంచారని, చెత్త పన్ను వసూల చేస్తున్నారని, పారిశుధ్యం అధ్వానంగా ఉందని, ప్రభుత్వ పథకాలు సరిగ్గా అందడం లేదని, దోమల సమస్య అధికంగా ఉందని ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వింజమూరి సతీష్‌బాబు, డివిజన్ ఇన్చార్జి పలవాని శివ, మహిళా అధ్యక్షులు భవాని, సెంట్రల్ ఎస్సీ సెల్ నాయకులు కంకణాల బాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా పద్మశ్రీ

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా పావులూరి పద్మశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మైలవరం బార్ అసోసియేషన్ మీడియా కన్వీనర్ ఎం.శరత్‌బాబు బుధవారం తెలిపారు.



ఉపాధ్యక్షులుగా ఓర్సు శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీగా బుద్ధారపు వెంకటరావు, కోశాధికారిగా పి.రాము, జాయింట్ సెక్రటరీగా బి.రాజేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు పద్మశ్రీని అభినందించారు.

ఉపాధి కూలీలకు అవగాహన

ప్రజాశక్తి-కంచికచర్ల: పేరకలపాడు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కూలీలకు బుధవారం ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని, ఇటీవల సంభవిస్తున్న హార్ట్ ఎటాక్లను దష్టిలో పెట్టుకొని సింగపూర్‌కు చెందిన కార్డియో డాక్టర్ ప్రదీప్‌రెడ్డి కార్మికులకు అవగాహన కల్పించారు. కూలీలు పనిచేస్తున్న ప్రదేశంలో ఏదైనా ప్రమాదానికి గురైన తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి బ్రాండెడ్ క్రెడిట్ కార్డు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రముఖ ప్రయివేట్ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి, ఫ్లిప్‌కార్డు గ్రూప్ సంయుక్తంగా చిన్న వ్యాపారులు, కిరాణా సభ్యుల కోసం బ్రాండెడ్ క్రెడిట్ కార్డును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు బ్యాంకు ప్రతినిధి రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్లిప్‌కార్డు హోల్‌సేల్ సభ్యుల కోసం క్రెడిట్ కార్డు డిస్కవర్ గ్లోబల్ నెట్‌వర్క్‌లో భాగంగా సేవలను అందిస్తున్నామని తెలిపారు. కార్డు కోసం నేరుగా ఫ్లిప్‌కార్డు హెూల్‌సేల్ స్టోర్లలోగాని లేదా బెస్ట్ ప్రైస్ యాప్ ద్వారా గాని పొందవచ్చని తెలిపారు. హెడ్‌డిఎఫ్‌సి బ్యాంకు కస్టమర్ల ద్వారా కూడా సేవలు పొందవచ్చని తెలిపారు.

వరి పంటల పరిశీలన

ప్రజాశక్తి-తిరువూరు: గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ వెంకట సుబ్బయ్య తిరువూరు మండలంలోని కాకర్లలో బుధవారం వరి పంటలను పరిశీలించి సుడి దోమ నివారణకు తీసుకోవల్సిన చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పి.ఎస్.శివ ప్రసాద్, ఐ.వెంకటరెడ్డి, ఎన్.రాజశేఖర్, లక్ష్మీ కళ, ఎం.రాజ నరసింహ, విఎఎ కావ్య, సింధు, రైతులు పాల్గొన్నారు.